సైనికుడి
కడప-అన్నమయ్య వార్త
తెలుగు దాపీయ దినపత్రిక
ఆదివారం 04 జనవరి 2026

జడ్పీటీసీ ఫోటో దుర్వినియోగంపై పిర్యాదు

పులివెందుల, జనవరి 3 , ప్రభాత వార్త :

పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి ఫోటో దుర్వినియోగం పై సింహాద్రి పురం పోలీస్ స్టేషన్ లో ను పులివెందుల డీఎస్పీ కార్యాల యంలో పిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం సింహాద్రి పురం పోలీస్ స్టేషన్ లో మరియు రూరల్ సిఐ రమణకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ కి పులివెందు జడ్పీ టీసీ మారెడ్డి లతా రెడ్డి పిర్యాదు చేశారు.పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి ఉప ఎన్నిక ఓటు అభ్యర్థన ఫోటో పెట్టుకొని ఒక తెలియని వ్యక్తి సోషియల్ మీడియా ఫేస్ బుక్ లో వైయస్సార్సీపీకి అనుకూ లంగా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెడుతూ ఉన్నాడు అనిఇది పూర్తిగా తప్పుడు ప్రచారం అని ఇలాంటి చర్యల వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడి నా రా జకీయ ప్రతిష్టకు తీవ్ర భంగం కలుగుతుందనీ కావున నేను సమర్పించిన నా ఫిర్యాదును పోలీసు అధికారులు స్వీకరించి ఆ వ్యక్తిని తక్షణమే గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధి కారు లను పిర్యాదులో కోరారు.మారెడ్డి లతా రెడ్డి ఫిర్యాదు కాపీని సింహాద్రి పురం పోలీస్ స్టేషన్ లో బీటెక్ రవి వ్యక్తిగత కార్యదర్శి డీ. నాగార్జున రెడ్డి మరియు పులివెందుల డీఎస్పీ కార్యాల యంలో డీఎస్పీ మురళి నాయక్ కు టిడిపి యువ నాయకులు సాయి కృష్ణ రెడ్డి లు అందించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చేస్తామన్నారు.

శివ కేశవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రాజంపేట, జనవరి 3 ప్రభాతవార్త

30 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే అరుదుగా వచ్చే పుష్య పౌర్ణమి,ఆరుద్ర నక్షత్రం, శివకోటి మహాపర్వాదినం పురస్కరించుకుని శనివారం శివకేశవ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భువనగిరి కొండపై వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెండి కవచాలతో భక్తులకు లక్ష్మీనరసింహస్వామి దర్శనమిచ్చారు. భక్తులకు అ న్నప్రసాద వితరణ చేశారు. అలాగే ప్రాచీన పుణ్యక్షేత్రం రాజంపేట మండలం హత్యరాలలో పర శురాం స్వామివారికి, వందల ఏళ్ల క్రితం సృష్టించిన బ్రహ్మసూత్ర శివలింగానికి, ఏకా తాతయ్య స్వామికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. అదేవిధంగా తాళ్లపాక సిద్దేశ్వర స్వామి ఆల యంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు.

పర్యాటక కేంద్రం.. గండికోట ఉత్సవాల నిర్వహణకు సన్నద్ధం కండి

జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:

ఈ నెల 11, 12, 13 తేదీల్లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గండికోట ఉత్సవాల నిర్వహణకు ముందస్తు ప్రణాళికతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధి కారులను ఆదేశించారు. శనవారం జమ్మలమడుగు నియోజకవర్గం గండికోట నందు గండికోట ఉత్సవాల నిర్వహణ మరియు సాస్కి, పర్యాటక అభివృద్ధి పనులపై ఆయన పరిశీలించారు. ఉత్సవాలకు సం బంధించి సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు, పార్కింగ్, ఇతర సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. గండికోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తయారు చేసిన కార్యాచరణ ప్రణాళిక మేరకు చేయాల్సిన ఏర్పాటుపై దిశా నిర్దేశం చేశారు. దేశం నలుమూలలా విస్తరిం పజేసేలా ఉత్సవాలు నిర్వహించేందుకు పనులను పూర్తి చేయాలనాఱు. ఎంట్రెన్స్, ఎలివేషన్, పార్కింగ్, అమినిటీ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీటీడీసీ ఇంజినీర్లు, ప్రాజెక్టు కన్సల్టెంట్లను ఆదేశించారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి పథకం ద్వారా రూ.79కోట్లతో అభివృద్ధి చేసి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరు గుతోందన్నారు. పర్యాటకులకు సంతృప్తికరమైన అనుభూతిని అందించేందుకు వెయ్యి ఎస్ఎఫ్టీ విస్తీర్ణం లో టూరిస్టు, ఎక్స్ పీరియన్స్ సెంటర్‌ను, 4వేల ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో రెండు అమినిటీస్, ఇన్ఫర్మేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అలాగే ఒక టెంట్ సిటీ, 1.5 కి.మీ మేరా గండికోట ఫోర్టు నుంచి విజిటర్స్ సెంటర్ వరకు వాకింట్ ట్రయల్‌ను నిర్మించడం జరుగుతోందన్నారు. ఈ మార్గం మొత్తం కూడా వెహికల్ ఫ్రీ జోన్‌గా కేటాయించి ఈ మార్గానికి ఇరువైపులా పర్యాటకులు చక్కటి ఆ హ్లాకరమైన అనుభూతిని పొందేలా పలు ప్రత్యేక నిర్మానాలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. గండికోట కొట్టాలపల్లె నుంచి రిజర్వాయర్, డ్యాం అందాలను వీక్షించడంతో పాటు ఆ మార్గాన్ని కలిపే అనుకూలతలను, గండికోట గార్డ్ వ్యూ పాయింట్‌ను పరిశీలించారు.

మైలవరం జలాశయం పరిశీలన

ఈ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మైలవరం జలాశయాన్ని నీటి నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో నాయకులు భూపేష్‌రెడ్డి, జిల్లా టూరిజం అధికారి సురేష్‌కు మార్, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డీఆర్‌డీఏ డ్వామా, మెప్మా పీడీ ఆదిశేషారెడ్డి, రాజ్యలక్ష్మి, కిరణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ మెడికల్ స్టోర్‌లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు

మదనపల్లి, జనవరి 3 ప్రభాతవార్త

ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ని శాంత్ కుమార్ హెచ్చరించారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మందులు అ మ్ముతున్నారన్న వార్త రాగా దీనిపై జిల్లా డీసీహెచ్ఎస్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిసిహె చ్ఎస్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మదనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగంలో విచారణ జరపగా ప్రైవేట్ మెడికల్ స్టోర్లో ప్రభుత్వముద్రతో దొరికిన మెట్రోనిడాజోల్ ఇంజక్షన్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడ్డ ఇంజక్షన్ కాదని తేలిందన్నారు. గత నెల 31న మణివారన్ అనే వ్యక్తి జ్వరం కారణంగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడని చికిత్స కోసం పారాసెటమాల్ మం దును వాడమని డాక్టర్ తెలపగా సదరు వ్యక్తి ప్రైవేటు మెడికల్ స్టోర్ లో పారాసెటమాల్ మందు కోసం వెళ్ళారని, ప్రైవేటు మెడికల్ స్టోర్లో పేరాసిటమాల్ బాక్సులో మెట్రో నీడజోల్ ఇంజక్షన్ కనబడడం జరిగిం దన్నారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 185 మెట్రోనిడాజోల్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయ న్నారు. బ్యాచ్ నంబర్ కలిగిన ఇంజెక్షన్ మెట్రోనిడాజోల్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులో విక్రయించబడిన మెట్రోనిడాజోల్ ఇంజెక్షన్ తిరుపతి నుండి మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడలేదని, ఆసుపత్రి సూపరింటెండెంట్ సి డి ఎస్, తిరుపతి వారికి అక్టోబర్ 4న లేఖ ద్వారా తెలపగా ఇంజక్షన్ ను సిడిఎస్ తిరుపతి నుంచి మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయడం జరిగిందన్నారు. అపోలో మెడికల్ షాపులో ప్రభుత్వ సరఫరాకు చెందిన ఇంజెక్షన్ మెట్రోనిడాజోల్ బాటిల్ ఒక్కటే గుర్తించబడిందని డిసిహెచ్ఎస్ పేర్కొన్నారు. ఈ అం శంపై చేపట్టిన విచారణ దృష్ట్యా సదరు ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో అమ్మబడ్డ మెట్రో నిడజోల్ ఇంజక్షన్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందినది కాదని అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ ధ్రువీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.

పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులుంటే అర్జీలు పెట్టుకోవచ్చు

సంబేపల్లి జనవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పట్టాదారు పాసు పుస్తకాలు తప్పులుంటే వెంటనే అర్జీలు పెట్టుకోవచ్చని రాయచోటి ఆర్డిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు శనివారం సంబేపల్లి సచివాలయంలో జరిగిన గ్రామ సభకు ఆర్డీవో శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లా డుతూ ఎల్పీఎంలో తప్పులున్న రైతులు ఉ మ్మడి ఎల్పీఎంలో కలిగిన రైతులు సరిచేసుకొని కొత్త పాస్ పుస్తకాలు పొందాలన్నారు రైతుల బయో మెట్రిక్ తీసుకొని పాసు పుస్తకాల పంపిణీ చేశారు రాష్ట్ర బీసీ పాల ఏకిరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పం పిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు గత ప్రభుత్వం రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై సీఎం తన సొంత ఫోటోతో ముద్రించి రైతులకు పంపిణీ చేసి ఆవేదనకుగురి చేయడం జరిగిందన్నారు అప్పట్లో ఈ పాస్ పుస్తకాలు ఫోటో ముద్రణపై రైతు సంఘాలు పలు రకాలుగా విమర్శలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ సంబేపల్లి రెవెన్యూ గ్రామంలో 160 సర్వే నెంబర్లకు గాను 1440 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు 428 ఖాతాలకు గాను 506 పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయన్నారు మదర్ ఎల్ పి ఎం 1007 ఉండగా 11 82 గా విభజించినట్లు తెలిపారు డిప్యూటీ తా సిల్దార్ ప్రవంతి ఆర్.ఐ శ్రీనివాస్ నాయక్ వీఆర్వో మల్లీశ్వరి రెవెన్యూ అధికారులు రైతులు పాల్గొన్నారు

మదనపల్లె జిల్లా పరిపాలన కేంద్రం సరే...

పట్టణంలో వాహనాల ట్రాఫిక్ సంగతేంటి...

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణాన్ని ఎట్టకేలకు అన్నమయ్య జిల్లా పరిపాలనా కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అయితే పట్టణం లో ట్రాఫిక్ సమస్య నిత్యం ఓ గండంలా మారింది. రోడ్లపైన వెళ్ళా లంటేనే ట్రాఫిక్‌తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఉద యం, సాయంత్రం ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు పనివేళల్లో పట్టణమంతా ట్రాఫిక్‌తో కొట్టుమిట్టాడుతోంది. ఇక పండుగ వేళల్లో పట్టణంలో ట్రాఫిక్ సమస్య చెప్పనక్కర్లేదు. ఏ గ్రేడ్ మున్సిపాలిటిగా ఉంటున్న మదనపల్లె పట్టణంలో రోడ్లన్నీ ఆక్రమణలకు గురికావడం, మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్లు కూడా వంద అడుగులు లేకపో వడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఆక్రమణలు తొలగింపుకు ఎవరూ చర్యలు తీసుకోకపోవడం వల్లే రోజు రోజుకు పట్టణంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉంటుంది. ఇక జనవరి 1 నుంచి మదనపల్లె జిల్లా పరిపాలన కేంద్రంగా ఉండడం వల్ల పట్టణం లో ఉన్నతాధికారుల వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీని కి తోడు జిల్లా కేంద్రానికి జిల్లా నలుమూలల నుంచి జిల్లా కార్యాల యాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే నాయకులు, వివిధ శాఖల అ ధికారులు, ప్రజలతో పట్టణం మరింత రద్దీగా ఉంటోంది. ప్రధానంగా ఓవైపు జిల్లా కలెక్టరేట్, మరో వైపు జిల్లా ఎస్పి కార్యాలయం, విద్య, వైద్యశాఖలకు సంబంధించి ప్రధాన కార్యాలయాలు మదనపల్లెలో ఉం డడం వల్ల పట్టణం నిత్యం రద్దీగా ఉంటోంది. ప్రభుత్వ కార్యాలయా లన్నీ పట్టణ నడిబొడ్డున ఉండడం వల్ల సామాన్య ప్రజలు కార్యాల యాలకు వెళ్ళేందుకు ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నారు. ఇక వా రపుసంత కూడా పట్టణ నడిబొడ్డున ఉండడంతో ట్రాఫిక్ మరింత ఇ బ్బందికరంగా ఉంటోంది. ప్రధానంగా బెంగుళూరు బస్టాండు, చిత్తూ రు బస్టాండు, సిటిఎం రోడ్డు, పటేల్‌రోడ్డు, కదిరిరోడ్డు, అప్పారావువీ ధి, అనిబీసెంట్ సర్కిల్, నీరుగట్టువారిపల్లె మార్కెట్‌యార్డు, ఆర్టిసి బస్టాండు, నిమ్మనపల్లె సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుంది. ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో రోడ్డుకు ఇరువైపు లా ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్య నివారణకు చర్య లు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. బస్సులు కూడా వన్‌వే మార్గంలో నడపకపోవడం వల్ల ప్రయాణీకులు కూడా ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపుతుండడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. పో లీసులు ట్రాఫిక్ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంది. వా రపుసంత రోజు పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారణకు అదనపు పో లీసులను నియమించాల్సి ఉంది. కడపనుంచి బెంగుళూరు వైపుకు వెళ్ళే వాహనాలకు బైపాస్‌రోడ్డు లేకపోవడం వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అత్య వసర సమయాల్లో పట్టణంలో వాహనాలు వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి బెంగుళూరుకు బైపాస్‌రోడ్డు ని ర్మాణానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్

రాజంపేటలో వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

రాజంపేట, జనవరి 3 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం ఆర్ యస్ రోడ్డులోని ఎ. బి. చంద్రారెడ్డి గార్డెన్స్‌లో శనివారం శ్రీ గోదాదేవి, ఈ మహాలక్ష్మి దేవి సమేత శ్రీ ప్రస న్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ధనుర్మాసం శ్రీ మహావి ష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసమని, ఈ మాసంలో శ్రీ మహావిష్ణువు ఆనంద చి త్తుడై ఉంటారని. ఈ మాసంలోనే శ్రీ గోదాదేవి 30 రోజులపాటు 30 పాశురాలతో శ్రీ రంగనాథుని సేవించి.. పూజించి,ప్రసన్నుడిని చేసుకొని, పెండ్లాడి ఆ మహాదేవునిలో ఐక్యమైందని వేద పండితుల పేర్కొన్నారు. అత్యంత శ్రేష్టమైన కళ్యాణంగా శ్రీ గోదాదేవి కల్యాణంను మన పురాణాలు చెబుతున్నాయన్నారు. . ఈ కళ్యాణ మహోత్సవం తిలకించడం ద్వారా భ క్తుల కోరికలు నెరవేరుతాయనీ పేర్కొన్నారు. అందువల్లే శ్రీ తిరుప్పావై భక్త సేవా సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక భావనతో ఆ రంగనాథుని ఆశీస్సులతో శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రం గనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయముగా ఇప్పటికీ 3 సార్లు నిర్వహించడం జరిగిందని, నాలుగో సారి కూడా లోక కళ్యాణం కోసం.. భక్తుల కోరికలు నెరవేర్చేందుకు.. శ్రీ మహావిష్ణువు ఆశీస్సులు అందించేందుకు శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు శ్రీ తిరుప్పావై భక్త సేవా సమితి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఆధ్యాత్మిక సేవలు జోడించి భక్తుల కనుల పండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణోత్సవం ముందు గోమాత పూజ, తులసి పూజ, ఎదుర్కోలు మహోత్సవం, అన్నమయ్య కీర్తన ఉత్సవం లాంటి ఆధ్యాత్మిక సేవలను కూడా ఆ బ్రహ్మాండ నాయకుని ఆశీస్సులు భక్తులకు అందాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ వేద పండితులతో కళ్యా ణోత్సవం కు శ్రీకారం చుట్టారు. కళ్యాణోత్సవ అనంతరం భక్తులకు ప్రసాద వినియోగంతో పాటు ము త్యాల తలంబ్రాలు అందజేశారు. ఆధ్యాత్మిక భావనతో, లోక కళ్యాణార్థం, అన్ని వర్గాల ప్రజలు సిరిసం పదలతో.. పాడి పంటలతో.. సర్వ సౌభాగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని నిర్వహిస్తున్న ఈ కల్యాణోత్సవం కు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

24 గంటల్లో దోపిడీ కేసు చేదింపు

- ఇద్దరు నిందితుల అరెస్టు, రూ.2.18 లక్షల నగదు స్వాధీనం

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కృష్ణమోహన్

గాలివీడు, జనవరి 3(ప్రభాతవార్త):

మండలంలోని నూలివీడు గ్రామంలో రూ.2.18 లక్షల నగదు దోపిడీ కేసు ను పోలీసులు కేవలం 24 గంటల్లోనే చేదించారు. శనివారం గాలివీడు పోలీ స్‌స్టేషన్లో రాయచోటి డీఎస్పీ కృష్ణమోహన్ ఈ కేసుకు సంబంధించిన వివ రాలను మీడియాకు వెల్లడించారు. గోపనపల్లి గ్రామానికి చెందిన షేక్ సాహె బ్‌పీర్ కుమారుడు షేక్ మొహమ్మద్ (26), షేక్ రహంతుల్లా కుమారుడు షేక్ బాబాఫకృద్దీన్ (29) అనే ఇద్దరు యువకులు వృత్తిరీత్యా డ్రైవింగ్ పనిచేసుకుం టూ జీవనం సాగిస్తున్నారు. అయితే చెడు వ్యసనాలకు అలవాటు పడి, జ ల్సాల కోసం పలు చోట్ల అప్పులు చేయడంతో వాటిని తీర్చలేక దొంగతనం చే యాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 31న నూలివీడు గ్రా మానికి చెందిన పందికుంట ఈశ్వరమ్మ బ్యాంకు నుంచి నగదు తీసుకుని వస్తుం డగా, బైక్‌పై వచ్చిన నిందితులు ఆమెను బెదిరించి రూ.2.18 లక్షల నగదు సంచిని లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గాలివీడు పోలీసులు కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించి వారి వద్ద నుంచి రూ.2.18 లక్షల నగదు, బజాజ్ పల్సర్ ద్విచక్రవాహనం, ప్లాస్టిక్ పిడి కలిగిన చిన్న కత్తిని స్వాధీనం చేసుకున్నారు. 24 గంటల్లోనే కేసును చేదించిన గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డిని డీఎస్పీ కృష్ణమోహన్ అభినందించారు. అనం తరం ప్రజలు తమ దుకాణాలు, నివాసాలు, కార్యాలయాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను అరికట్టేందుకు అవ కాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణం రాజు నాయక్, గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చిన్నచౌకు పీఎస్ పరిధిలో పోలీసుల దాడులు

- నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్ - రూ.92,950 నగదు స్వాధీనం

కడప క్రైం, జనవరి 3, ప్రభాతవార్త:

చిన్నచౌకు పీఎస్ పరిధిలోని నానాపల్లిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు చిన్నచౌకు సీఐ ఓబులేసు తెలిపారు. వారి నుంచి రూ.92,950 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్నచౌకు సీఐ హెచ్చరించారు. ఎస్సైలు రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం

కడప క్రైం, జనవరి 3, ప్రభాతవార్త:

క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందని జిల్లా ఎస్పీ షె ల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. శనివారం నగరంలోని పోలీసు పరేడ్ మైదా నంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వార్షిక పోలీస్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ పోటీలు-2025ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. జిల్లాకు చెందన జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లు ఎంఎస్ విజ యభాస్కర్, విజయ్‌కుమార్, ఫుట్‌బాల్ క్రీడాకారుడు రాజశేఖర్‌లు జిల్లా ఎస్పీ కి క్రీడాజ్యోతిని అందించగా ఎస్పీ క్రీడాజ్యోతిని వెలిగించి మీట్‌ను ప్రారంభిం చారు. ముందుగా పోటీల్లో పాల్గొనే సబ్ డివిజన్లకు చెందిన పోలీసు క్రీడాకారుల మార్చ్ పాస్ట్‌ను ఎస్పీ తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు సబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి పోలీసు స్పోర్ట్స్ మీట్ ఎంతో దోహదపడుతుందన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని గెలుపోటములు ముఖ్యం కాదని సూచించా రు. నిరంతరం విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు మా నసిక ఉల్లాసంతో పాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుంద న్నారు. ఈ నెల 3, 4, 5 తేదీల్లో 6 పోలీస్ సబ్ డివిజన్లకు సంబంధించిన టీంలు కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, 100 మీటర్లు, 400 మీ టర్లు, 800 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్‌జంప్, క్రికెట్, షటిల్ మ్యాచులలో విజేతలుగా నిలిచిన వారు ఫైనల్స్‌లో తలపడనున్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, కడప డీఎస్పీ వెంకటే శ్వర్లు, ప్రొద్దుటూరు డీఎస్పీ శ్రీమతి పి.భావన, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, పులివెందుల డీఎస్పీ బి.మురళీ, ఆర్ఐలు శివరాముడు, శ్రీశైలరెడ్డి, ట్రైటస్, సోమశేఖర్ నాయక్, నగరంలోని సీఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జి ల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది, పీఈటీ మాస్టర్లు పాల్గొన్నారు.

పోలీసు స్పోర్ట్స్ మీట్-2025

కడప క్రైం, జనవరి 3, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన పోలీసు క్రీడలు - 2025 శనివారం తొలిరోజు ఉత్సహపూరిత వాతావరణంలో కొనసాగాయి. కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ విభాగంలో పరుగుపందెం, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, క్రికెట్ తదితర క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మున్సిపాలిటీ నిధులతో సిగ్నల్స్ ఏర్పాటు

డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్

బద్వేలు అర్బన్ జనవరి 03 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీ నాలుగు రోడ్ల కూడలిలో శనివారం 9,లక్షల మున్సిపాలిటీ వ్యయంతో ఏర్పా టు చేసిన సిగ్నల్స్ ను ఆర్డిఓ చంద్రమోహన్, డి ఎస్పి రాజేంద్రప్రసాద్,మున్సిపల్ కమిషనర్ వాక మల్ల వెంకట నరసింహారెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య చేతుల మీదుగా ప్రారంభిం చారు, అనంతరం వారు మాట్లాడుతూ రహదారి భద్రత పాటించడంతోపాటు ప్రమాదాల హెచ్చరికల ను తూ.చ. తప్పక పాటించి వాహనాలను నడిపిన పుడు సురక్షితంగా గమ్యాన్ని చేరుకుంటారని, అం దుకు తప్పనిసరిగా నియమనిబంధలు పాటించాల ని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్స్ ఎంతో దోహదపడతాయని వీటిని వాహనదారులు తూ.చ. తప్పక పాటించినప్పుడు సురక్షితంగా గ మ్యాన్ని చేరుకోగలుగుతారన్నారు. ఈ ట్రాఫిక్సిగ్న ల్సు గతంలోనే ఏర్పాటుచేశామని కొన్ని అనివార్య కారణాల ఈ అవకాశాన్ని వాహనదారులు తప్పని సరిగా ఉపయోగించుకోవాలన్నారు. ట్రాఫిక్ సిగ్న ల్స్‌ను వాహనదారులు తప్పక పాటించేలా పోలీసు లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిగ్నల్స్ కాంట్రాక్టర్ బారెడ్డి వెంకటరెడ్డి, పోలీస్ సి బ్బంది రాజు, ఏఎస్ఐ గుండయ్య, హోంగార్డు ప్ర కాష్, ఆర్డీవో సిసి నరసింహ మరియు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కడప కలెక్టర్,ఎస్పీలతో జగన్మోహన్ రాజు భేటీ

రాజంపేట, జనవరి 3 ప్రభాతవార్త

ఘనంగా సాయిత్రిబాయి పూలే జయంతి

పలుచోట్ల సాయిత్రిబాయి చిత్రపటానికి నివాళులు

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :

సన్మానిస్తున్న దృశ్యం

మహిళల్లో చైతన్యం తీసుకురావటానికి పోరాటం చేసిన సావిత్రిబాయిపూలే 195వ జయంతిని శనివారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. బహుజన యువసేన ఆధ్వర్యంలో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూల జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానసభ ఏర్పాటు చేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. బెంగుళూరు రోడ్డులో బాస్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్‌చే సాయిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థలో సాయిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సంస్థ వ్యవస్తాపకులు ఎంపి.ఆనందన్, కోశాధికారి గిరిజ, అమ్మాల్, జనరల్ సెక్రటరీ కవితలు పాల్గొన్నారు. నీరుగట్టువారిపల్లెలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వివిధ ప్రజాసంఘాల నాయకులు సాయిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పార్లమెంటరీ కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్‌కు సన్మానం

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త:



సన్మానిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పఠాన్‌ఖాదర్‌ఖాన్‌ను శనివారం పోతబోలు గ్రామానికి చెందిన గ్రామస్థులు సన్మానించారు. మాజీ ఎంపిపి జికె.వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పఠాన్‌ఖాదర్‌ఖాన్‌ను శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ పఠాన్‌ఖాదర్‌ఖాన్ గ్రామంలో తొలుత సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి ఎంతో సేవ చేశారన్నారు. అనంతరం హాజ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ప్రభుత్వం నియమించిందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజంపేట పార్లమెంటరీ పరిధిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికిపార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా ఆయనను నియమించడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు సుదాకర్, వెంకటేష్,నాయకులు రమణారెడ్డి, అప్పిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు వెల్లువులా సన్మానాలు

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త:

కలెక్టర్‌ను సన్మానిస్తున్న కురబసంఘం నాయకులు

జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను మదనపల్లె కలెక్టరేట్‌లో రెండు రోజులుగా నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాసంఘాల నాయకులు కలసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువలతో సన్మానం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్‌సిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు కులసంఘాల నాయకులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి అభినందిస్తున్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్‌పి దీరజ్ కనుబిల్లిని కూడా నియోజకవర్గంలోని పలువురు కలుస్తూ సన్మానిస్తున్నారు. అన్నమయ్య జిల్లా పరిపాలన కేంద్రంగా మదనపల్లె ఏర్పాటు కావడంతో జిల్లా యంత్రాంగం అంతా మదనపల్లె ప్రభుత్వ కార్యాలయాల్లో ఆశీనులయ్యారు. విద్యాశాఖ, రెవెన్యూ, వైద్య శాఖ ఉన్నతాధికారులను కూడా ప్రజలు కలవడం జరుగుతోంది.

వైసిపిచే సాయిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త:

నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శనివారం సాయిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ మహిళలు సాయిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళల చైతన్యాభివృద్ధికి ఆమె ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి మహిళా సాయిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ఉన్నతస్థాయిలో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూషరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మషీంఅస్లాం, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకాచలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, నూర్‌ఆజాం, శరదారెడ్డి, నాయకులు విఎస్.రెడ్డి, నాగరాజరెడ్డి, వెలుగు చంద్ర, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గంగమ్మకు పంచలోహ గోడ కవచం విరాళం

బోయకొండ(చౌడేపల్లి), జనవరి 3 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు దాత పంచలోహ గోడ కవచాన్ని విరాళంగా అందించాడు. జిల్లాలోని నిమ్మనపల్లికి చెందిన గంగాధరం అమ్మవారి మూలవిరాట్‌కు వెనుకభాగంలో అమర్చే విధంగా రూ. 3లక్షలతో పంచలోహ కవచాన్ని ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరంకు అందించారు. దాన్ని అమ్మవారి వెనుక భాగంలో అమర్చారు. దాతకు అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి, పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్. మూలె. రామమునిరెడ్డికి సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 3 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పెన్షనర్స్ కార్యాలయంలో శనివారం డాక్టర్ మూలె రామ మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఇటీవల డాక్టర్ మూలె రామమునిరెడ్డి "అమెరికా తెలుగు సంఘం (ఆటా)వారి "ఆటా ఎక్సలెన్స్ ఇన్ లీటరరీ!! ఎడ్యుకేషన్ " అవార్డు ను హైదరాబాద్ రవీంద్రభారతి లో అందుకున్న సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దస్తగిరి రెడ్డి అధ్యక్షతన సన్మానించారు. అవధానాలలో నిశిద్దాక్షరీ డాక్టర్ రామము నిరెడ్డిని అభినందిస్తూ డాక్టర్ బుర్రి సుబ్బరాయుడు విశ్రాంత తెలుగు పండితులు పద్యరత్నాలలో ప్రశంశించారు. విశ్రాంత తెలుగుపండితులు యాడికి శివప్రభాకర్‌రెడ్డిని అభినందించారు.

గోశాల స్థలం కోసం రూ.7.50లక్షలు విరాళం

బద్వేలు అర్బన్, జనవరి 3 (ప్రభాత వార్త):

పట్టణంలోని సిద్దవటం రోడ్డు త్యాగరాజు కాలనీలో వెలసిన శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి స్పటిక లింగం శివాలయం ఆవరణలో గోశాల కొరకు శ్రీ కాశి విశ్వేశ్వర సేవా ట్రస్ట్ చైర్మన్ రామనబోయిన మురళి యాదవ్, సతీమణి సునీత కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు 7.50 లక్షల వ్యయంతో స్థలాన్ని విరాళంగా వారి కుటుంబ సభ్యులైన రామనబోయిన పుల్లయ్య తల్లి క్రిష్ణమ్మ పేరు మీద శనివారం ఆలయ కమిటి సభ్యులకు అగ్రిమెంటు రూపంలో ప్రకటించారు. శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి ట్రస్ట్ అధ్యక్షులుగా వారి వంతు సహాయం అందించడమే కాకుండా గోశాలకు 7.50లక్షలు ప్రకటించడం సంతోషకరమని ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, పలువురు కమిటి సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు గోశాలలోని గోవులను కూడా దర్శించుకుంటూరన్నారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు

పీలేరు జనవరి 3 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకపురం మండలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి అంటువ్యాధి కాదని ఈ వ్యాదిపై ప్రజలు అవగాహన తో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. వాయల్పాడు మండలం లోని పీ హెచ్. సి.చింతపర్తి పరిధిలోని తాటిగుంటపల్లిలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా స్థానిక పీ. హెచ్. సి. వైద్యులు డాక్టర్ జులేక బేగం ఆధ్వర్యంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ ప్రజలకు స్క్రబ్ టైఫస్ వ్యాధి మరియు డెంగీ జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ. పుష్ప, ఏ.ఎన్.ఎమ్. అనసూయ ఆశాకార్యకర్తలు, 104 వాహన సిబ్బంది ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు పూలే

ఖాజీపేట, జనవరి 03, ప్రభాతవార్త:

మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రి బాయి పూలే జయంతిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం, ఎస్టిఎఫ్ నాయకులు పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848లో భారతదేశం తొలి బాలికల పాఠశాల స్థాపించారన్నారు. సావిత్రిబాయి పూలే పోరాట ఫలితంగానే నేడు కొట్లాది మంది ఆడబిడ్డలు చదువుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల ఎస్.టి.ఎఫ్ అధ్యక్షుడు శివశంకర్ , రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర నాయకులు శివారెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, పీడీ నిత్య ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బొప్పాయి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

కేవీ పల్లె జనవరి 3 ప్రభాతవార్త

వాల్మీకిపురం మండలంలోని తాటిగుంటపల్లి గ్రామంలోని రైతు శ్రీరాములు సాగు చేస్తున్న బొప్పాయి పంటను కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి శాస్త్రవేత్తలు డాక్టర్ వై. పీరు సాహెబ్, డాక్టర్ కె.మాధురి పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వేరుకుళ్ళు తెగులు ఆశించిందని వాటి లక్షణాలు గమనించినప్పుడు వేర్లు కుళ్ళిపోయి మొక్కలు అక్కడక్కడ చనిపోతున్నాయని తెలిపారు, దీని నివారణగా ఆ శించిన మొక్కల్ని పీకి దూరంగా వేసి తర్వాత 1 లీటరు ట్రైకోడెర్మా మరియు సూడోమోనాస్ 200 లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదళ్ళ దగ్గర పోయాలని సూచించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రాయచోటి టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

పట్టణం లోని మదనపల్లి రోడ్డులో అజయ్ లాడ్జి సమీపంలో రాయచోటి వైపున వెళుతున్న కారును, మద్యం మత్తులో అతివేగంతో ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన గుర్రంకొండ మండలం చర్లోపల్లికి చెందిన ద్విచక్ర వాహనధారుడు మణికుమార్ కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన మణికుమార్ నీ హుటాహుటిన రాయచోటి లోని ప్రైవేట్ ఆసుపత్రికి చేర్పించిన స్థానికులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రాయచోటి ట్రాఫిక్ పోలీసులు.

అంత్యక్రియల్లో ఒకరికి తీవ్రగాయాలు

నిమ్మనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :

దహనక్రియల్లో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన వైనం ఇది. గ్రామస్థుల మేరకు మండలంలోని వెంగంవారిపల్లె పంచాయితీ బాలినాయునిపల్లెకు చెందిన వర్తకుడు డి.సూరన్న శుక్రవారం మృతి చెందాడు. అతని అంత్యక్రియల్లో పాల్గొన్న నీరుగట్టు వెంకటరమణ చితుమీద కట్టెలు పెట్టే క్రమంలో పెట్రోల్ పోస్తుండగా వెంకటరమణ మీద పడింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె జిల్లా ఆసుపత్రికి బాధితున్ని తరలించారు. పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు జనవరి 3 ప్రభాతవార్త



పట్టణంలో గత నాలుగు సంవత్సరాలుగా బీసీ నాయకులు టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా శనివారం తో పాటు పౌర్ణమి వచ్చిన సందర్భంగా రెండు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం ఆయన ఏర్పాటు చేశారు స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న చిన్నమ్మ తల్లి పెద్దమ్మతల్లి దేవాలయం ఆవరణలో మరియు స్థానిక కొర్రపాడు రోడ్డు పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ జయచంద్ర యాదవ్ నల్లం రవిశంకర్ బంగిశివ బోడె ప్రసాద్ ఏసునాథరెడ్డి పాల్గొన్నారు.

మహిళా లోకానికి మార్గదర్శి సావిత్రిబాయి పూలే.

ములకలచెరువు జనవరి 3 ప్రభాతవార్త

సమాజంలో మహిళల విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి మార్గదర్శి గా నిలిచినట్లు సరస్వతి పాఠశాల కరస్పాండెంట్ రామదాసు కొనియాడారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మహిళా టీచర్లు ఘనంగా సన్మానించారు.

నేడు కట్టా క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం

ములకలచెరువు, జనవరి 3 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా నేడు ములకలచెరువులో తంబళ్లపల్లె టీడీపీ యువనేత కట్టా దొరస్వామినాయుడు అధ్వర్యంలో కట్టా క్రికెట్ టోర్నమెంటు ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కట్టా విజయ్ నాయుడు మాట్లాడుతూ యువతకు క్రికెట్ టోర్నమెంట్ ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. టోర్నమెంటులో గెలు పొందిన జట్టుకు రూ.1,00,116, రన్నర్స్ జట్టుకు రూ.50,116లు అందజేస్తామని చెప్పారు. ఆదివారం టీడీపీ యువ నాయకులు కట్ట దొరస్వామి నాయుడు ఈ టోర్నమెంట్ను ప్రారంభిస్తారని తెలిపారు.

వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు

బద్వేల్ అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త

పుష్య మాసం మూడవ శనివారం సందర్భంగా శ్రీ మహాలక్ష్మి మ్మ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వీరేశాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రత్యేక అభిషేక దాతలు: వెంకటేశ్వర్లు సతీమణి మహాలక్ష్మి, గోపాలకృష్ణ - సతీమణి రాజేశ్వరి కుటుంబ సభ్యులు రఘు రామయ్య సతీమణి కనకదుర్గ మాలేపాటి సునీల్ కుమార్ సతీమణి నవలత, సముద్రాల రాజేంద్రప్రసాద్ - సతీమణి సౌజన్యలక్ష్మి, కృష్ణకుమార్ సతీమణి పుష్పలత, తొడేటి సుబ్బయ్య సతీమణి తిరుపతమ్మ, రామబోయిన: మురళీ - సతీమణి సునీత కుటుంబ సభ్యులు ఈ విశేష పూజలతో దేవాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సిబ్బంది తీర్థప్రసాదాలు అందించారు.

ట్రిపుల్ఐటీలో ఇంటర్ క్యాంపస్ పోటీలు..

వేంపల్లె: జనవరి 03 (ప్రభాత వార్త)

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో క్యాంపస్‌లో శనివారం 3 ఇంటర్ క్యాంపస్ హ్యాండ్‌బాల్ మరియు సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ను ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏవో పెనుకొండ రవి కుమార్‌లు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో ఆర్జీయూకేటీకి చెందిన నాలుగు క్యాంపస్‌ల జట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ, ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా పరస్పర స్నేహభావాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీజికల్ డైరెక్టర్ శంషాద్ బేగం, వ్యాయమ విద్య ఉపాధ్యాయులు పి వి రమణారెడ్డి, బాల ఓబయ్య, పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు..

వేంపల్లి: జనవరి 03 (ప్రభాత వార్త)

క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు అని సీఐ టి. నరసింహులు పేర్కొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం కడప రోడ్డు నందు గల హనుమాన్ జంక్షన్ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో వివిధ గ్రామాలు, కాలనీలకు చెందిన జట్లు పాల్గొంటుండగా, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తిరుపాల్ నాయక్, పిఈటీ రాజశేఖర్, టోర్నమెంట్ కార్యనిర్వాహకులు జయరాములు, నారాయణ, పసుపులేటి బాబు, అంజి, గంగయ్య, గణేష్, గంగిశెట్టి, బాబు, వెంకటేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి,

మైదుకూరు, జనవరి 03, ప్రభాతవార్త:

మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, అభ్యుదయవాది, స్త్రీలు ,అస్పృశ్యులు,శూద్రుల హక్కుల కోసం పాటు పడినా పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ,స్త్రీ విద్యకు కృషి చేసి తద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. తదనంతరం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు పద్మజను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోశెట్టి రామమోహన్, ఆనంద రావు, ఆవుల శ్రీనివాసులు, తవ్వా ఓబులరెడ్డి, సురేంద్ర నాయక్, రాముడు, రామ్ నాయక్, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నిమ్మనపల్లి జనవరి 3 ప్రభాతవార్త



నూతన క్యాలెండర్ మరియు డైరీ నీ నిమ్మనపల్లి మండల విద్యాశాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం విద్యా వనరుల కేంద్ర ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు యుటిఎఫ్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సరంలో విద్యాశాఖ చేపట్టబోయే కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లాలని, పేద విద్యార్థులైన ప్రభుత్వ పాఠశాల పిల్లలకి నాణ్యతతో కూడిన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు పద్మావతి, నారాయణ మండల నాయకులు,కార్యకర్తలు విరివిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ, శుభాకాంక్షల కార్యక్రమంను విజయవంతం చేశారు.

పురుగు మందుల వాడకం ఆరోగ్యానికి హానికరం

చాపాడు. డిసెంబర్ 3.ప్రభాత వార్త :

పంటలసాగులో ఇష్టానుసారంగా పురుగుమందులువాడకం వలన వృధా ఖర్చుతోపాటు, ఆరోగ్యానికి హానికరమని మండల వ్యవసాయ అధికారిని దేవిప ద్మలత తెలిపారు. మండలంలోని వెలుగు సమాఖ్య కార్యాలయం నందు శనివారం ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ శాఖలు, డిఆర్డిఏ అధికారులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహనసమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిని మాట్లాడుతూ పంటలకురసాయనపురుగు మందులు వాడకం వలన కలిగే దుష్ఫలితాలను వివరించారు.అదేవిధంగా రసాయనిక వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులనుఅవలంబించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం శ్రీధర్, కృష్ణారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ మహేష్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ వెంకటయ్య, సుబ్బరత్న, సురేంద్ర, జీవన్, వివిధ గ్రామాల వి వోఏలు, అధ్యక్షురాల్లుపాల్గొన్నారు.

వికసిత్ భారత్ జిరాంజి పథకంపై అవగాహన

పీలేరు జనవరి 3 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరిలో శనివారం కెవికె, కలికిరి సమన్వయకర్త, డా.కె.మంజుల ఆధ్వర్యంలో కలికిరి మండలంలోని మేడికుర్తి గ్రామం నందు రైతులకు వికసిత్ భారత్ జి రాం జి (వికసిత్ భారత్ గ్యారెంటి ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు డాక్టర్ కె.మాధురి మరియు డాక్టర్ వై.పీరూ సాహెబ్ మాట్లాడుతూ దేశంలోని గ్రామాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం వికసిత్ దేశంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సవరిస్తూ వికసిత్ భారత్ జి రాం జి మిషన్ గా తీసుకురావడం జరిగిందని, ఇందులో భాగంగా 100 రోజులు పనిని 125 రోజులు చేసి అదనంగా 25 రోజులు ఉపాధి లబిస్తుంది అని, గ్రామ సభ ద్వారా గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీ, పనులు పూర్తయిన 7 రోజులు లేదా 15 రోజుల్లో వేతన చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్వహణ, నీటి సంరక్షణ కార్యక్రమాలు మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కెవికె, కలికిరి శాస్త్రవేత్తలు, మేడికుర్తి ప్రజలు పాల్గొన్నారు.

దేవాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

గాలివీడు, జనవరి 3(ప్రభాతవార్త):

మండలంలోని గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ నరసింహారెడ్డి సూచించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్లో దేవాలయాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మండలంలోని రెండు దేవాలయాల్లో అర్ధరాత్రి సమయంలో దుండగులు హుండీలను బద్దలు కొట్టి అందులోని నగదును దోచుకెళ్లిన ఘటనల దృష్ట్యా దొంగతనాలను అరికట్టాలన్నా నిందితులను గుర్తించాలన్నా తప్పనిసరిగా ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేగాక గ్రామ శివారుల్లో ఉన్న దేవాలయాలపై గ్రామస్తులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త సెల్ టవర్ నిర్మాణంపై ఆందోళన

నందలూరు, జనవరి 3 ప్రభాతవార్త:

కొత్తగా నిర్మిస్తున్న సెల్ టవర్ వల్ల పాఠశాల విద్యార్థులు, స్థానికులు రేడియేషన్ సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల తహసీల్దార్ అమరేశ్వరికి వినతిపత్రం అందజేశారు. శ్రీ అన్నమాచార్య అకాడమీ హై స్కూల్ డైరెక్టర్ మాడపూరి హేమలత, ప్రధానోపాధ్యాయులు బాలాంజనేయులు మాట్లాడుతూ సెల్ టవర్ రేడియేషన్ వల్ల వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు. స్థానిక నాయకులు, మాజీ ఏఎంసీ షేక్ మహమ్మద్ అలీ, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

వృద్ధాశ్రమము నందు దుప్పట్లు పంపిణీ:

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 3, ప్రభాత వార్త

రోటరీ క్లబ్ రోటరీ ఐ హాస్పిటల్ దొంతు మురళీకృష్ణ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు, మంజు

ట్రస్ట్ ద్వారా 20 వేలు ఆర్థిక సహాయం

చిన్నమండెం జనవరి 3 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని దర్గా కాలనీలో నివాసం ఉండే టిడిపి మైనార్టీ కార్యకర్త ఇమాం ఖాన్ ఇద్దరు కూతుర్ల వివాహం కొరకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి వారి ఇంటికి వెళ్లి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం టీడీపీ మైనార్టీ నాయకులు అక్రమ్ ఖాన్ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్క్రబ్ టైపు వ్యాధిపై అవగాహన ఉండాలి

లక్కిరెడ్డిపల్లి, రామాపురం; జనవరి 3 ప్రభాతవార్త

స్క్రాప్ టైపు వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని డాక్టర్ వినోద్ కుమార్ మలేరియా సబ్ యూనిట్ జయరామయ్యపేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేలగడ్డిలో క్రిములు వల్ల వచ్చే స్క్రబ్ డైపర్స్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదన్నారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. ఈ వ్యాధికి వ్యాక్సిన్లు లేవని వ్యాధి నివారణ చర్యలో భాగంగా ఎలుకలు చుంచు చిట్టీ ఎలుకలు పందికొక్కులు నిర్మూలించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేఖ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. సుబ్బయ్య. క్రిస్టఫర్. నాగాంజనమ్మ. శ్రావణి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన తనిఖీ

సుండుపల్లి, జనవరి 03,ప్రభాతవార్త :

శనివారం రాయవరం పిహెచ్సి పరిధిలోని ఎంపీపీ స్కూల్లో డాక్టర్ శేఖర్రెడ్డి మిడ్డే మీల్ తనిఖీ చేస్తూ భోజన బాగా ఉడికించాలని, మసాలా దినుసులు తక్కువవాడాలని, ఆహారం తినే టప్పుడు చేతులు కడుకొనేటట్టు చూడాలని ఉపాధ్యాయులకు చెప్పారు. వంట చేసేటప్పుడు కూరగాయలు బాగా ఉడికించాలని వంటమనుషులకు తెలియజేసారు. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రోగ్రాము నందు ఎంపిహెచ్ఇ వీర నారాయణ, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

కొనసాగిన పాస్ పుస్తకాల పంపిణీ

యర్రగుంట్ల జనవరి 3, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిలంకూరు సచివాలయంలో శనివారం తహసిల్దార్ శోభన్ ఆధ్వర్యంలో రీ సర్వే పూర్తి అయిన 1396 కొత్త పాస్ పుస్తకాలను ఎంపీటీసీ నవీన్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణి

వీరపునాయునిపల్లి జనవరి3 ప్రభాతవార్త:

మండలంలోని పాయసంపల్ల గ్రామంలో శనివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పట్టాదారుపాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ ఫోటోతో ఉన్న పాసు పుస్తకాలను తొలగించి, వాటి స్థానంలో, ఇప్పుడు కేవలం రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. రీసర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో రైతులందరికీ, గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది వీటిని అందజేసారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి లక్ష్మీదేవి టిడిపి మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి గోన్మాకులపల్లి సొసైటీ చైర్మన్ వెంకటరమణారెడ్డి రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కూటమితోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

లక్కిరెడ్డిపల్లి; జనవరి 3 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని మండల అధ్యక్షుడు యనమల మదనమోహన్ తెలిపారు. శనివారం అనంతపురం గ్రామంలో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతి కుమార్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో శాశ్వత భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందన్నారు. నూతన పట్టాదారు పాసు పుస్తకాలలో ఏవైనా తప్పిదాలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డిగా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, రెవెన్యూ సిబ్బంది క్లస్టర్ కన్వీనర్ శంకరాపు జయరాం, మండల ఉపాధ్యక్షులు చెల్లు శ్రీనివాస్ యాదవ్,మద్ది రేవుల సింగిల్ విండో అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి,గురుస్వామి వెంకటేశ్వర్లు యాదవ్, పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి రమ్య రాయల్, సిద్దక వెంకట్రామిరెడ్డి, సుధీర్ కుమార్, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,ఐటీడీపీ అధ్యక్షుడు రౌతు శివశంకర్, జనార్ధన, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య,మోడల్ స్కూల్ చైర్మన్ విశ్వనాథ, కావలి ఆంజనేయులు, తెలుగు యువత ధర్మారెడ్డి,ఆదిమూలం గంగయ్య, మురికినాటి వెంకటరమణ, మర్రిపాటి వెంకటేష్, కోనేటి శ్రీను, తుమ్మల హరి, భాస్కర్, సుబ్బరామయ్య,కిరణ్, సహదేవ, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, శ్రీధర్, రెడ్డి శేఖర్, ప్రసాద్,వివేకానంద రెడ్డి, చలపతి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ రఘు, నాగమల్లయ్య నాయుడు,వేణు, నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాల పంపిణీ

గుర్రంకొండ, జనవరి 3, ప్రభాతవార్త

మండలంలోని మర్రిమాకులపల్లి, అమిలేపల్లి గ్రామాల రైతులకు శనివారం సచివాలయంలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఉదయం నుండీ సాయంత్రం వరకూ సచివాలయంలోనే వుండి రైతు సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల టిడిపి అధ్యక్షులు నాయిని జగదీష్కుమార్, క్లస్టర్ ఇన్ఛార్జ్ యస్. మురళీకృష్ణ ల అధ్వర్యంలో జరిగింది. ప్రస్తుతం పంపిణీ చేసిన పాసుపుస్తకాలలో ఎటువంటి తప్పులు వున్నా అర్జీ రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యన. రెడ్డెప్పరెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ యన్. బయారెడ్డి, నాయకులు యస్. వెంకటరమన, శ్రీరాములు, మల్లెల వెంకటరమన, సుదాకరరెడ్డి, ప్రభాకరరెడ్డి, హిమకుమార్రెడ్డి రైతులు పాల్గొన్నారు.

మహిళ విద్యా విధాత సావిత్రిబాయి పూలే

పెద్దమండెం జనవరి 3 ప్రభాతవార్త

మొట్టమొదటి విద్యావిధాత సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను మండలంలోని కస్తూరిబా పాఠశాలలో జిల్లా ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మహిళలకు విద్యను ప్రోత్సహించి విద్య హక్కుల సాధనకు శ్రీ విముక్తి సాంఘిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మూఢనమ్మకాలు కుల వైశ్యామ్యాలు పురుష అధిక్యతను ఎదిరచిన విప్లవ మూర్తి జ్యోతిరావు పూలే అని మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణ అన్నారు కస్తూరిబా పాఠశాలలో జ్యోతిర్ఫులే వేషధారణలో మహిళలు ఆకట్టుకున్నారు. అనంతరం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. మహిళల విద్యకు ఎన్నో వందల పాఠశాలలను ఏర్పాటు చేసిన యూదురాలు అని జెడ్పిహెచ్ఎస్ కల్చర్ల హెచ్ఎం మీనాకుమారి అన్నారు అన్ని పాఠశాల జ్యోతిరావు పూలే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వం విద్యార్థులకు ఉద్యోగాలు

కురబలకోట జనవరి 3 ప్రభాతవార్త

మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఎంబీఏ రెండవ సంవత్సరం చదువుతున్న 6 మంది విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.డి రమణారెడ్డి తెలిపారు. తెలిపారు. కో లైవ్ అడ్వైజరి కంపెనీ కస్టమర్ ఎక్స్పీరియన్స్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. హోమ్స్ ప్రధానంగా ఒంటరి ఉద్యోగాలు మరియు యువ దంపతులకు లక్ష్యంగా చేసుకొని రూపొందించబడ్డాయని ఆయన తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు ఆకాష్, అశ్విని, రాజేశ్వరి, నాగశ్రీ శ్రీ, వాణి, గౌతమిలు. ఎంపికైన విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం. ప్రభాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమణ రెడ్డి అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన

లక్కిరెడ్డిపల్లి; జనవరి 03, ప్రభాతవార్త

అన్యాయాలు, అక్రమాలు, అరాచకాల నుంచి కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం అనేక హక్కులు, రక్షణ కల్పించిందని ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్సై శోభ అన్నారు. మండల కేంద్రంలోనీ జాంద్రపల్లి జెడ్పి పాఠశాలలో శనివారం విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శోభ మాట్లాడుతూ బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు, మహిళలు ప్రయాణాల్లోగాని, నివాస ప్రాంతాల్లో గాని ఇబ్బందులకు గురైతే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారమిస్తే పోలీసులు రక్షణ కల్పించి సాయం చేస్తారన్నారు. పోక్సో చట్టం, మహిళ శక్తి, రోడ్ సేఫ్టీ, మరియు సైబర్ నేరాలపై ,సమాచార హక్కు చట్టం, సమాన పనికి సమాన వేతనం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూల్లో యోగ, డ్రిల్

రామసముద్రం జనవరి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో శనివారం విద్యా ర్థుల ఆరోగ్యం, క్రమశిక్షణ పెంపొందించేందుకు మాస్టర్ డ్రిల్ కార్యక్రమం హెచ్ ఎం చిట్టి బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి నిర్వహించారు ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు యోగాబ్యాసం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని యోగాతో ఏకాగ్రత పెరిగి చదువులో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నా మోహన్ రెడ్డి, కల్పన, పణికుమార్, జయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి జయంతి వేడుకలు

రామసముద్రం జనవరి 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో శనివారం సావిత్రి బాయి పూలె జయంతి కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేసించి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని భర్త అడుగుజాడల్లో నడిచి సామాజిక న్యాయం కోసం పేద వర్గాల కోసం కృషిచేసిన మహిళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, అనిత సుధాకర్రెడ్డి, హరి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డలో భూ హక్కు పత్రాల పంపిణీ

సదుం జనవరి 3 ప్రభాతవార్త

మండల పరిధిలో నడిగడ్డ, ఊటుపల్లె సచివాలయాల పరిధిలో శనివారం రైతులకు భూ హక్కు పత్రాలు, పట్టాదారుపాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేశారు. రైతులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే రీ సర్వే అమలు చేస్తోందని తాసిల్దార్ ప్రమీల అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కూటమి ప్రభుత్వం నాయకులు పవన్ కుమార్ రెడ్డి, భువన్ కుమార్, వెంకటేష్, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం తనిఖీ

సదుం జనవరి 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని చేరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం నుజోనల్ మలేరియా కడప డాక్టర్ నిర్మల అలాగ్జాండర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. మలేరియా, డెంగీ,వంటి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. 104 వాహనం ద్వారా అందే ఆరోగ్య సేవలను పరిశీలిచారు. కార్యక్రమంలో డాక్టర్ చరణ్, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి నీలకంఠ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దీప, ఆరోగ్య కార్యకర్త హేమలత పాల్గొన్నారు.

నేడు రాజంపేటలో హిందూ సమ్మేళనం

కాషాయ జెండాలతో రెపరెపలాడుతున్న రాజంపేట

రాజంపేట, జనవరి 3 ప్రభాతవార్త

సనాతన హిందూ ధర్మ రక్షణ ధ్యేయంగా ప్రజల్లో చైతన్య తీసుకువచ్చేందుకు నేడు రాజంపేటలో జరగనున్న హిందూ సమ్మేళనానికి పట్టణం కాషాయ జెండాలతో కలకలాడుతోంది. ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాల్లో రాజంపేటలో కూడా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ,హిందూ ప్రచార వేదికల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు హిందూ సమ్మేళనానికి సేవకులుగా పని చేస్తూ పట్టణంలో కాషాయ జండాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. హిందూ సమ్మేళనం రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన రహదారులను ముఖ్యమైన వీధుల్లోనూ ఇంటింటికి వెళ్లి హిందూ సమ్మేళనానికి రావాలని కరపత్రాలను పంపిణీ చేశారు. గడప లోపలే కులం, గడప దాటితే హిందువులం, రండి కదలిరండి అంటూ మైకుల ద్వారా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రధాన రహదారులన్నీ కాషామయమయ్యాయి. ముఖ్యఅతిథిగా బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమం అధిపతి శ్రీ విరజానంద స్వామీజీ, ప్రధాన వక్త గా ఆర్ఎస్ఎస్ ప్రాంత సహకార్యవాహ మాలపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొననున్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ

యర్రగుంట్ల జనవరి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ ను శనివారం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినిక్లో ఉన్న వైద్య సేవలను పరిశీలించారు రికార్డులను పరిశీలించారు. అనంతరం డిటిఎఫ్ స్టాటికల్ అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ పీహెచ్సి, క్లినిక్లో ప్రజలకు ఎలాంటి వైద్య సదుపాయాలు అందుతున్నాయో ప్రత్యేకంగా తెలుసుకోవడానికి జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బృందాలు తనిఖీ నిర్వహిస్తాయన్నారు. అందులో భాగంగానే తుమ్మలపల్లి హెల్త్ క్లినిక్ ను తనిఖీ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా నెలకు 10 పీహెచ్సీలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

సావిత్రిబాయి జయంతి వేడుకల్లో కృష్ణమూర్తి

మదనపల్లెక్రైమ్, జనవరి 3 ప్రభాతవార్త.

మహిళాభ్యుదయం, స్త్రీ విద్య లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన సావిత్రిబాయి పూలే బాలికల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ జి. కృష్ణమూర్తి తెలిపారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను స్థానిక ఈశ్వరమ్మ కాలనీలోని జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాలలో నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ట్రెజరర్ కృష్ణ పూజిత మాట్లాడుతూ బాలికలకు విద్య లేని ఆ నాటి కాలంలో సావిత్రిబాయి పూలే తన భర్త సహకారంతో ఎంతో మంది బాలికలకు విద్య నేర్పించి సమాజంలో తలెత్తుకొని తిరిగేలాగా ప్రోత్సహించారన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న విభిన్న ప్రతిభావంతురాలు మంజులను నవజీవన్ వెల్ఫేర్ సొసైటి సభ్యలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురునాథం, మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు మంజులమ్మ, కాశీనాథ్, లక్ష్మీదేవి, కల్పన, నవజీవన్ సొసైటీ ప్రెసిడెంట్ పద్మావతమ్మ, భగత్ సింగ్ యూత్ ప్రెసిడెంట్ మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

బద్వేలు, జనవరి 3, ప్రభాతవార్త

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని హైస్కూల్ నందు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బద్వేల్ శేఖర్ రావు, అర్బన్ సీఐ లింగప్ప, పాఠశాల హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణా సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు, తీసు కోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. వాహనం నడుపుతున్నప్పుడు సెల్ఫోన్ వినియోగం చేయరాదు, మద్యం సేవించి వాహనం నడపడం నేరమని స్పష్టం చేశారు. రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అధికారులు విద్యార్థులకు సూచించారు.

పల్లె పండుగ-2.0 గోకులం షెడ్ ప్రారంభం

నందలూరు, జనవరి 3 ప్రభాతవార్త:

టంగుటూరు గ్రామంలో పల్లె పండుగ-2.0 కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు శాలువాతో సత్కరించి గ్రీన్ మొమెంటో అందజేశారు. మేడా విజయ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ కృషితోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పాడి రైతుల సంక్షేమానికి గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మైనుద్దీన్, ఎంపీటీసీ భువనబోయిన పెంచలయ్య, మాజీ ఎంపీటీసీ అక్బర్ ఖాన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూలే జన్మదిన వేడుకలు

యర్రగుంట్ల జనవరి 3, ప్రభాతవార్త :

భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగ శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాలికో న్నత పాఠశాల నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ కిరణ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 19వ శతాబ్దపు నాటి సంకెళ్లను తెంచి సమాజంలో దళితులకు మహిళలకు వితంతువులకు బాలికలకు విద్య మరియు గౌరవాన్ని సాధించిందన్నారు. అలాగే జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మ్యాజిక్ కన్వీనర్ వి. బాలబయన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలన్నారు. అలాగే సమాజంలో వేళ్ళునకు పోయిన అనేక మూఢనమ్మకాలపై ఆమె సత్యశోదక్ అనే సంస్థను స్థాపించి తద్వారా అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా గాజు ముక్కల మీద విద్యార్థులను నడిపించి అవి గుచ్చుకోకపోవడానికిగల కారణం దాని వెనకున్న సైన్సును తెలియజేస్తూ మంచినీళ్లతో మంటలను సృష్టించడం లాంటి అనేక మ్యాజిక్కులు అందులోని లాజిక్ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి సుబ్బయ్య ఎం రాంప్రసాద్ రెడ్డి తోపాటు తులసి శశికళ వెంకటసుబ్బయ్య రేవతి తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నందలూరు, జనవరి 3 ప్రభాతవార్త:

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్లోరీ కిరణ్ ఉజాల, విజయకుమారి, గౌరీ, జ్యోతి ప్రియ, గీత, ఆర్.వి. రమణమ్మ, గాయత్రీ దేవి, సుమలత, అరుణ జ్యోతి, నాగలక్ష్మి తదితర ఉపాధ్యాయినులకు శాలువాలు, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, జీ.వి. ప్రసాదరావు, మస్తాన్, రాజేంద్ర, గొంటుముక్కల వెంకటరమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇస్తిమా ఏర్పాట్లు పరిశీలన

రామసముద్రం జనవరి 3 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే ఇస్తిమా ముఖ్య ఉద్దేశం అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలంలో ఈనెల 7, 8 తేదీలలోజరిగే ఇస్తిమా ఏర్పాట్లు మత పెద్దలతో కలిసి నిస్సార్ అహమ్మద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఇస్తిమా ముఖ్య ఉద్దేశం ఆధ్యాత్మిక చింతన పెంపొందించడం, పరోపకారం, ప్రపంచ మానవాళి సుఖ,సంతోషాలతో జీవనం సాగించాలని ప్రార్థన చేయడం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలోఎంపిటీసీ మస్తాన్, సందూరి సర్దార్ బాషా, షంషీర్, బషీర్, జబీఉల్లా టి.మస్తాన్, రియాజ్, సిరాజ్ బాషా, సయ్యద్ బాషా, జావేద్, చాంద్ బాషా, బాబా, బాబు, యూనస్, ఖిజర్ ఖాన్, ఎన్. నవాజ్, అబ్దుల్, నవాజ్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

తంబళ్లపల్లె జనవరి 3 ప్రభాతవార్త ః

భవిష్యత్తు కోసం విద్యార్థులు భూసార పరీక్షలపై అవగాహన పొంది తద్వారా కుటుంబ పెద్దలకు సూచనలు ఇవ్వాలని వ్యవసాయ అధికారి రమణ కుమార్ సూచించారు. శనివారం మోడల్ స్కూల్ లో విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల నిర్వహణపై రాయచోటి భూసార పరీక్షల వ్యవసాయాధికారిణి సుధారాణి విద్యార్థులకు భూసార పరీక్షలు నిర్వహణ, మట్టి నమూనా సేకరించే పద్ధతి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, బయాలజీ టీచర్స్ అజాజ్ అహ్మద్, సాదిక్ అలీ ఖాన్, వైష్ణవి, రైతు సేవ కేంద్రం సిబ్బంది పి సురేష్, రెడ్డి శేఖర్, సుధాకర్ మరియు ఐసిఎపి సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్ బుక్కుల పంపిణీకి స్పందన

తంబళ్లపల్లె జనవరి 3 ప్రభాతవార్త ః

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పాస్ బుక్కుల పంపిణీ కార్

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

రాజుపాళెం, జనవరి 03, ప్రభాతవార్త:

ప్రజలందరూ మెచ్చి ఎన్నుకున్న కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికే పెద్ద పీట అని ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శనివారం కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ డి.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన గ్రామంలో నూతనంగా నిర్మించే సిసి రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో జరిగిన పొరపాట్లు వలన రైతుల్లో కలిగిన అనుమానాలను తొలగిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, తాసిల్దార్ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో రామనాథరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, డి.ఈలు లక్ష్మీ నారాయణ రెడ్డి, మోహన్ మండల పరిధిలోని టిడిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలు పూలే

పీలేరు జనవరి 3 ప్రభాతవార్త:

నివాళులు అర్పిస్తున్న నాయకులు

మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి, ఆధునిక భారత మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నమయ్య జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. శనివారం పీలేరు బాస్ కార్యాలయంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు గుండ్లూరు రవీంద్ర, యర్రబల్లి మల్లికార్జున, శివకుమార్, పల్లెపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, కిషోర్, మస్తాన్, హరీష్ పాల్గొన్నారు.

మంత్రిపై వ్యక్తిగత దూషణలకు దిగడం మంచి కాదు

సంబేపల్లి జనవరి 3 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు దిగడం మంచి పద్ధతి కాదని సంబేపల్లి మండల టిడిపి నాయకులు మడితాటి రవీంద్రారెడ్డి వంగిమల్ల శివప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. శిలాఫలకాలు బ్యానర్లు మంత్రి ఫోటోలను ధ్వంసం చేయడాన్ని ఖండించారు. శనివారం సంబేపల్లిలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా తరలింపు పై వైసీపీ వారు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న దుష్ప్రచారాలను మానుకోవాలన్నారు. వ్యక్తిగత దూషణలతోపాటు మంత్రి కుటుంబాన్ని టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా మార్పు పై తమ నాయకుడు రాంప్రసాద్ రెడ్డి టిడిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు చాలా మదన పడుతున్నారని కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి ఎలా తీసుకెళ్లాలి తిరుపతి కడప లాంటి ప్రాంతాలకు దీటుగా మన నియోజకవర్గాన్ని నిలబెట్టాలని అందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాయచోటి ప్రాంత అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్లదామన్నారు.

మహిళ లోకానికి మణిపూస పూలే

బి .కొత్తకోట. జనవరి 3 ప్రభాతవార్త :

మహిళలు సమాజంలో చదువుకొని పురుషులతో సమానంగా ఎదగాలని ఆ కాంక్షించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి మణిపూస గా నిలిచిందని జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్ ప్రశంసించారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 200 ఏండ్ల క్రితం విద్యా విప్లవ క్రాంతి సావిత్రిబాయి పూలే వేసిన విద్యా పునాదులే నేటి శ్రీ స్వేచ్ఛకు ప్రధాన కారణమని కుల మతాల పేరుతో తరతరాలుగా గురైన నిన్న జాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేసినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు నాగరత్నమ్మ, అనూష, రఘునాథ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శేషాద్రి, బాస్ నాయకులు సింగన్న, సచిన్, నక్కా మహేష్, వెంకటేష్, మాధవ, గంగరాజు, సిపిఐ నాయకులు మనోహర్ రెడ్డి, కర్ణాటక డి ఎస్ ఎస్ నాయకులు తిప్పన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్ర, మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలుకు సన్మానం

దువ్వూరు, జనవరి 03, ప్రభాతవార్త:

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో శనివారం మహిళా ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి నూతన వస్త్రాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, బడుగు, బలహీన వర్గాలలో విద్యా వ్యాప్తికి చేసిన కృషిని గురించి ఆయన వివరించారు. మహిళల విద్య కొరకు సావిత్రి బాయి పూలే విశేష కృషి చేశారని అందుకు గుర్తుగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులను బాలికలు సన్మానించి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు

జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిపో మేనేజర్ కె.సుబ్బమ్మ ఆధ్వర్యంలో శనివారం పున్నమి సందర్భంగా జమ్మలమడుగు డిపో ఉంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు బయలుదేరింది. ఈ సందర్భంగా డిపో మేఏజర్ మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు మరియు భక్తుల కోసం జమ్మలమడుగు ఆర్టీసీ వారు విహారయాత్రలకు, తీర్థయాత్రలకు మరియు శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ క్షేమాలను కోరుతూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని అలాగే ఆర్టీసీ సిబ్బంది బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఈ విషయాన్ని తెలిపి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

పుంగనూరు రూరల్ జనవరి 3 ప్రభాతవార్త

పట్టణంలోని ముడెప్ప సర్కిల్‌లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీసీ సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచారని కొనియాడారు. ఆమె స్త్రీ అభ్యుదయవాది, మహోన్నత సంఘసంస్కర్తగా సమాజంలో చెరగని ముద్ర వేసిన మహనీయురాలని పేర్కొన్నారు. మహిళల హక్కులు, విద్య కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృత్యుంజయ స్వామి ఆలయంలో ఆరుద్రోత్సవం

బద్వేలుఅర్బన్ ,జనవరి 3, ప్రభాతవార్త

శివదీక్ష అనేది భక్తి నిబద్ధతతో కూడిన పవిత్రమైన ఆధ్యాత్మిక సాధన అని, రుద్రాక్ష మాలా ధారణతో దీక్ష స్వీకరించిన వారికి ఆధ్యాత్మిక పరివర్తన కలుగుతుందని శివదీక్ష గురు స్వాములు, ఓంకార స్థాపన వ్యవస్థాపకులు బలపనూరు శంభూ ప్రసాద్ అన్నారు. మనసులోని ప్రతికూల భావాలను తొలగించి, మానవ జన్మకు సార్థకత చేకూర్చే శక్తి శివదీక్షకు ఉందని తెలిపారు. నుదుట విభూతి ధరించి భక్తితో శివుని ఆరాధిస్తే పరమేశ్వరుని అనుగ్రహం తప్పకుండా లభిస్తుందన్నారు. శనివారం అనంతగిరి క్షేత్రంలోని మృత్యుంజయ స్వామి ఆలయంలో స్వామివార్లకు ఘనంగా రుద్రాభిషేకం, ఆరుద్రోత్సవం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. జనవరి 5వ తేదీ సోమవారం మండల దీక్ష స్వీకరించు భక్తులు ఉదయం 5 గంటలకు మృత్యుంజయ స్వామి ఆలయానికి చేరుకోవాలని సూచించారు. అలాగే మాఘ మాస దీక్షను జనవరి 19వ తేదీన, అర్ధమండల దీక్షను జనవరి 26వ తేదీన స్వీకరించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వరుని జన్మ నక్షత్రం అయిన ఆరుద్ర ఉత్సవం రోజున 6 మంది భక్తులు శివదీక్ష మాలాధారణం చేసుకున్నారు. వారిలో జర్నలిస్టు కటారు రామయ్య, సురేంద్ర, ఇంద్రకాంత్, చిరంజీవి, జయరాం తదితరులు ఉన్నారు.

దొంగలించబడ్డ సొత్తు లభ్యం

-స్వామివారి మహిమగా పూజలు

రాజనాలబండ(చౌడేపల్లి), జనవరి 3 ప్రభాతవార్త

బంగారాన్ని స్వాధీన పరచుకొంటున్న దృశ్యం

ఇంట్లో దొంగలించబడ్డ బంగారం లభ్యం కావడంతో ప్రసన్న ఆంజనేయ స్వామి మహిమగా భావించి విశేష పూజలు నిర్వహించారు. సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాలబండ టిటిడి ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ కథనం మేరకు...మండలంలోని దిగువపల్లి పంచాయతీ గాజులవారిపల్లికి చెందిన గిరిబాబు ఇంట్లో డిసెంబర్ 10న 70గ్రాములు బంగారం దొంగలించబడింది. చుట్టుపక్కల వెతికినా ఫలితం కనిపించక పోవడంతో బాధితుడు రాజనాలబండను ఆశ్రయించాడు. గత శనివారం అనుమానితులను బండకు రప్పించగా విచారించి వాయిదా వేసుకొన్నారు. ఈశనివారం సత్య ప్రమాణం చేయాలని అందరినీ రావాలని అనుమానితులకు తెలపారు. కాగా ఉదయాన్నే తన ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తులు 70గ్రాముల బంగారాన్ని పడేసి వెళ్ళిన విషయాన్ని గిరిబాబు గుర్తించాడు. స్వామివారి మహిమతో తన బంగారం లభ్యమైందని క్షేత్ర పాలకుడు ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. ప్రధానార్చకుడు కృష్ణమూర్తి, బాధితులు, స్థానికులు పాల్గొన్నారు.

పూలే 195వ జయంతి వేడుకలు

జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:

క్రాంతిజ్యోతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, చదువుల తల్లి సావిత్రీబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ అణగారిన వర్గాల మహిళా విద్యకై పరతపించిన మాతృమూర్తి సావిత్రిబాయ్ పూలే అన్నారు. చదువుల తల్లి కృషి ఫలితంగానే నేడు బాలికలు బాలురతో సమానంగా విద్యలో రాణిస్తున్నారు. అటువంటి మహిళా మాతృమూర్తి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మాజీ సర్పంచ్ సర్వ సుబ్బలక్షుమన్న, టీచర్లు స్వర్ణ కుమారి, మహబూబి, అనసూయ, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ రూ.10 లక్షల గ్రాంట్

రాజంపేట, జనవరి3 ప్రభాతవార్త

అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నమాచార్య రేడియో 89.6 (కమ్యూనిటీ రేడియోస్టేషన్)కు, కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ గ్రాంట్ఇన్ ఏయిడ్ పథకం కింద 2025-2026 సంవత్సరానికి 10 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేసింది. కమ్యూనిటీ రేడియో ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అందజేస్తున్న ఈ గ్రాంట్, సమాజానికి అన్నమాచార్య రేడియో అందిస్తున్న సేవలకు లభించిన ప్రతిష్మాత్మక గౌరవంగా అన్నమాచార్య విశ్వవిద్యాలయ చాన్స్ లర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి పేర్కొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి జయంతి..

కడప కార్పొరేషన్ జనవరి 3 ప్రభాతవార్త:

బిసిల ఆశాజోతి భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయి పూలే 196 వ జన్మదినాన్ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కడప బిసి భవనంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు కాటా వీర మాధవి, కాల బత్తిన సుజాత, షైక్ బీబీ జాన్ లను సత్కార్నిచడం జరిగినది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి వర్కింగ్ ప్రసిడెంట్, గోవింద్ నాగరాజు, గౌరవ అధ్యక్షులు, పత్తురు గురుస్వామి, క్రమశిక్షణ కమిటీ చేర్మెన్ కల్యా సుధాకర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే నిరక్షరాసులను, ఆనాధలను, అంటరాని వారిని, చేరదీసి వారి అభ్యుదయానికి పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, తొర్రి వేముల జయశ్రీ, జింక జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు, మునిరత్నం గౌడ్, ఓబయ, నజీర్ బాషా,పస్తాం అంజి, నరసింహ, సింహాద్రి, నగర అధ్యక్షులు, గొడుగు హరికుమార్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ప్రచార కార్యదర్శి రాణా ప్రతాప్, కార్యవర్గ సభ్యులు, సుబ్రహ్మణ్యం, సుధాకర్, ప్రశాంత్, సూర్యడు, బాల సురేష్ పాల్గొన్నారు.

సాయిత్రిబాయి పూలే మహిళలందరికి ఆదర్శం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :

సాయిత్రిబాయి పూలే మహిళలందరికి ఆదర్శమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం నీరుగట్టువారిపల్లె మార్కెట్‌యార్డు జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సాయిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం తీసుకురావటానికి పోరాటం చేసిన గొప్పమహిళ సావిత్రిబాయిపూలే అన్నారు. సమాజాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. యువత ముఖ్యంగా ఆడపిల్లలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు చదువుకోవాలని పట్టుబట్టి పాఠశాలలను స్థాపించిన ఘనత సావిత్రిపూలేబాయికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బాలికలకు, దళితులకు విద్య ఎంతో అవసరమని గుర్తించి పాఠశాలలను స్థాపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోడెం సిద్దప్ప, నీలకంఠ, ఉమ్మడి జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ఇరిగేషన్ ఇంజనీర్ రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్, రాజశేఖర్, రఘుపతినాయుడు, మహిళలు పాల్గొన్నారు.

అన్నాభిషేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

గోపవరం. జనవరి.3. ప్రభాతవార్త.

మండలం వల్లెరవారిపల్లె గ్రామంలో వేలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం, పౌర్ణమి, అరుద్ర నక్షత్రం ధనుర్మాసం సందర్భంగా స్వామి, అమ్మ వారికి వేకువ జాము నుంచి ప్రత్యేక హోమం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మ వారు అన్నభిషేకంలో వచ్చిన భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ స్వామి వారు శివ జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం అని విష్ణు దేవుని వారం శనివారం అని అలాగే పౌర్ణమి కలయిక తో రావటం చాలా అరదుగా వస్తుంది అని అలాగే ఆలా వచ్చిన రోజున స్వామి వారిని దర్శించుకోవడం వలన ఎన్నో జన్మల సుకృత ఫలాలు కలుగుతాయని అందు కోసం స్వామి వారు శివ కేశవ అవతారంగా అన్నభిషేకం నిర్వహించడం వచ్చిన, తదుపరి భక్తులు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా స్వామి అమ్మ వారు అలంకరణ ఉన్నది అని అలాగే స్వామి వారికి ప్రతి శనివారం ప్రత్యేక అలంకరణలో ఉంటారు అని వచ్చిన ప్రతి ఒకరికి మంచి గా చూసుకొని ఎటువంటి లోటు లేకుండా అని సదుపాయలను ఆలయ నిర్వాహకులు చేస్తున్నారని మాకు కూడా మనుసు కు ప్రశాంతంగా ఉంటుంది అని తెలియజేశారు తదుపరి అన్నప్రసాద కైంకర్యం నిర్వహించడం జరిగినది అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ జి రాం జి పథకంపై అవగాహన

పీలేరు జనవరి 3 ప్రభాతవార్త:

పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నియోజకవర్గంలోని కలికిరిలో శనివారం కెవికె, కలికిరి సమన్వయకర్త, డా.కె. మంజుల ఆధ్వర్యంలో కలికిరి మండలంలోని మేడికుర్తి గ్రామం నందు రైతులకు వికసిత్ భారత్ జి రాం జి (వికసిత్ భారత్ గ్యారెంటి ఫర్ రోజగార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శాస్త్రవేత్తలు డాక్టర్ కె.మాధురి మరియు డాక్టర్ వై.పీరూ సాహెబ్ మాట్లాడుతూ దేశంలోని గ్రామాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం వికసిత్ దేశంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సవరిస్తూ వికసిత్ భారత్ జి రాం జి మిషన్ గా తీసుకురావడం జరిగిందని, ఇందులో భాగంగా 100 రోజులు పనిని 125 రోజులు చేసి అదనంగా 25 రోజులు ఉపాధి లబిస్తుంది అని, గ్రామ సభ ద్వారా గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీ, పనులు పూర్తయిన 7 రోజులు లేదా 15 రోజుల్లో వేతన చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్వహణ, నీటి సంరక్షణ కార్యక్రమాలు మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కెవికె, కలికిరి శాస్త్రవేత్తలు, మేడికుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీఐ విజయకుమారి

పీలేరు, జనవరి 3 ప్రభాతవార్త:

డిపోను ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దాలని ఎంవీఐ విజయకుమారి అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. వెహికల్ కండీషన్ బాగా ఉండేటట్లు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రైవర్లు సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ప్రయాణీకులను సురక్షితంగా గమ్యాన్ని చేర్చాలని సూచించారు. డ్రైవర్లు ప్రశాంత వాతావరణంలో విధులకు హాజరు. కావాలన్నారు. డీఎం ఎస్ఎండీ రోషన్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో పీలేరు డిపో పరిధిలో నాలుగు ప్రమాదాలు జరిగి నలుగురు మృతి చెందినట్లు తెలిపారు. జీరో యాక్సిడెంట్ల లక్ష్యంగా పని చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డ్రైవర్లకు గ్యారేజ్ సిబ్బందికి ప్రమాదాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సీఐ ధనుంజయలు, ఎంఎఫ్ హరినాథరెడ్డి, బస్టేషన్ మేనేజర్ బాబునాయక్ పాల్గొన్నారు.

శ్రీశక్తి నారాయణి అమ్మవారి జన్మదిన వేడుకలు

పుంగనూరు జనవరి 3 ప్రభాతవార్త

వారాహి నారాయణి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం వేలూరు శ్రీపురం గోల్డెన్ టెంపుల్ వ్యవస్థాపకులు శక్తి నారాయణి అమ్మ 50వ జయంతి వేడుకలు గోకుల్ సర్కిల్లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారాహి నారాయణి ఫౌండేషన్ ఫౌండర్ హేమంత్ రాయల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవారి జయంతిన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వారాహి నారాయణి ఫౌండేషన్ ద్వారా విద్యా వైద్య సేవలకు ముందుంటామన్నారు. వారాహి నారాయణ ఫౌండేషన్ సభ్యులు శివ రాయల్, చెక్కల మంజునాథ్, లోకేష్ రాయల్, భార్గవ్, మయూరి, రామకృష్ణ, పూల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడి బాధితులకు పరిహారం ఇప్పించాల్సిందే

(సెషన్స్ కోర్టులు, పోక్సో కోర్టులకు సుప్రీం కోర్టు ఆదేశాలతో కూడిన తీర్పు)

బద్వేలు లీగల్, జనవరి 03 ప్రభాతవార్త:

అత్యాచారం, లైంగిక దాడి మొదలగు కేసుల్లో అవసరమని భావించిన విషయంలో బాధితులకు తదునుగుణంగా పరిహారం కూడా చెల్లించేలా ఆదేశాలివ్వాలని దేశంలోని సెషన్స్ కోర్టులు, పోక్సో కోర్టులను సుప్రీం కోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ విషయంలో అభిప్రాయాలు కూడా తెలుపవలసినదిగా జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్ర ప్రభుత్వానికి, జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (నల్స)ను ఆదేశించింది. అధికారుల నిర్లక్ష్యం, చిన్నచూపు కారణంగా అత్యాచార బాధితులకు న్యాయ పరంగా దక్కాల్సిన పరిహారం కూడా దక్కడం లేదంటూ దాఖలైన పిటీషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది. మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన 25 ఏళ్ల మానసిక లోపం కలిగిన బాధితురాలికి సిఆర్‌పిసిలోని సెక్షన్-357ఎ ప్రకారం ఇవ్వాల్సిన పరిహారాన్ని అధికారులు నిరాకరిస్తున్నారని పిటీషన్‌దారు పేర్కొనగా ఈ విషయంలో సెషన్స్ కోర్టులు లేదా స్పెషల్ కోర్టులు సరైన ఆదేశాలివ్వక పోవడం అవగాహన లోపమే ఈ పరిస్థితికి కారణం అని ధర్మాసనం తెలియజేస్తూ లైంగిక దాడి బాధితులకు పరిహారం ఇప్పించాల్సిందిగా సెషన్స్ కోర్టులు, పోక్సో కోర్టులకు ఈ సందర్భంగా సుప్రీం కోర్టు తీర్పును వెలువరిస్తూ ఆదేశాలను జారీ చేసింది. (క్రిమినల్ అప్పీల్ /2025 అరైజింగ్ ఔట్ ఆఫ్ ఎస్ఎలిపి (క్రిమినల్) నెం.4795, 4797/2025)

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సావిత్రి భాయి పూలే

40 మంది ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానం అందుకున్న మహిళా ఉపాధ్యాయులు

రాజంపేట, జనవరి3 ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి దేశంలోనే స్ఫూర్తిదాయకంగా నిలిచినఖి సావిత్రి భాయి పూలేఖిని మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని మన్నూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే.జయలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం హైస్కూల్లో జనవరి 3 వ తేదీన సావిత్రి భాయి పూలే జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని, జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రాజంపేట బాలికోన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయురాలు జయలక్ష్మి అధ్యక్షతన దాదాపుగా 40 మంది మహిళా ఉపాధ్యాయులకు అదే పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రధానోపాధ్యాయులు ఏ. రమణయ్య ప్రతి మహిళా ఉపాధ్యాయులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసులు, కె. లక్ష్మమ్మ, ఎం. రమణయ్య, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్పీ భవనాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

మదనపల్లెక్రైమ్, జనవరి 3 ప్రభాతవార్త.

అ